

భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు 6
ఘనంగా మొహర్రం వేడుకలు 6



లక్ష్యం నెరవేరేనా..?

- జిల్లాకు రూ. 2.23 కోట్ల విలువ గల చేప పిల్లలు
- గత యేడాది కంటే రూ. 64.02 లక్షలు అదనం
- టెండరు ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారుల దృష్టి
- జిల్లాలో 18,500 మంది మత్స్యకారులకు చేకూరనున్న లబ్ధి

జగిత్యాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత యేడాది ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లల లక్ష్యాన్ని జిల్లాలో చేరుకుంటుందా అ న్న చర్చలు చోటుచేసుకుంటున్నాయి. ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గానూ జిల్లాలో ఉచిత చేప పిల్లల లక్ష్యాన్ని ఖరారు చేసింది. జిల్లా మత్స్య శాఖ అధికారులు రూ. 2.23 కోట్ల విలువ గల చేప పిల్లలను చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో వదిలేందుకు లక్ష్యం నిర్దేశిస్తూ ప్రభుత్వానికి పం పిన నివేదిక ఆదారంగా నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో 18,500 మందికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ప్రస్తుత యేడాది చేప పిల్లలను వదిలేందుకు కార్యాచరణ రూపొందించా రు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడంపై దృష్టి సారించారు. ఇప్పటికే టెం డర్లను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లాలో ఉచిత చేపల పంపిణీ కార్యాచరణపై అధికారులు అవసరమైన కసరత్తులు చేస్తున్నారు.

● జిల్లాలో మత్స్య శాఖ పరిస్థితి..

జిల్లా వ్యాప్తంగా 254 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 18,500 మంది సభ్యులున్నారు. ఇందులో 65 మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 3,425 మంది మహిళలు, 189 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 14,597 మంది పురుష మత్స్య కారులు సభ్యులుగా ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ చెరువులకు 3,174 హెక్టార్ల విస్తీర్ణం, డిపార్ట్‌మెంట్ చెరువులకు 15,162 హెక్టార్ల విస్తీర్ణం ఉంది.

● నాలుగు రకాల చేప పిల్లల పంపిణీ లక్ష్యం..

జిల్లాలోని పలు చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నాలుగు రకాల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడాన్ని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో బంగారు తీగ, కట్ల, మృగాల, రోహు, సాధారణ రకం చేప పిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. వీటితో పాటు రొయ్య పిల్లలను వదలాలని జిల్లా మత్స్య శాఖ నిర్దేశించుకుంది. గత యేడాది చేప పిల్లల పంపిణీలో జాప్యం జరిగింది. అప్పటి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత యేడాది సకాలంలో చేపట్టాలని మత్స్య శాఖ అధికారులు ప్రణా ళికలు రూపొందించారు.

● జిల్లాలో ప్రస్తుత యేడాది లక్ష్యం ఇలా..

జిల్లా వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి గానూ 737 చెరువులలో రూ. 2.23 కోట్లు విలువ గల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడాన్ని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ రిజర్వాయర్‌లో, డిపార్ట్‌మెంట్ చెరువులలో 712 సీజనల్ ట్యాంక్‌లలో ఉచిత చేప పిల్లలను విడుదల చేయడం లక్ష్యంగా నిర్ణయించారు. ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ రిజర్వాయర్‌లో, డిపార్ట్‌మెంట్ చెరువులలో 80 నుంచి 100 మిల్లీ మీటర్ల పొడవు గల చేప పిల్లలను, సీజనల్ ట్యాంక్‌లలో 35 నుంచి 40 మిల్లీ మీ టర్ల పొడవు గల చేప పిల్లలను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

● ప్రారంభమైన టెండర్ల ప్రక్రియ...

జిల్లాలోని జల వనరుల్లో ప్రస్తుత యేడాది చేప పిల్లలను వదలడానికి లక్ష్యం ఖరారు కావడంతో టెండర్ల ప్రక్రియను పూర్తి చేయడంపై అధికారు లు దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీన టెండ ర్లను ఆహ్వానించారు. ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు టెండర్లను స్వీకరణ జరుపుతున్నారు. ఈనెల 23వ తేదీన సాయంత్రం 3.30 గంటలకు టెండర్ల ఓపెనింగ్ నిర్వహించడానికి ప్రణా ళిక ఖరారు చేశారు. టెండర్ల పరిశీలన, ఖరారు, అగ్రిమెంట్ పూర్తి చేయ డం వంటి పనులు నిర్వహించడంపై ప్రస్తుతం కసరత్తులు జరుగుతు న్నాయి. గత యేడాది కంటే ప్రస్తుత యేడాది నిర్దేశించిన గడువులోగ మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడానికి అవస రమైన జాగ్రత్తలను మత్స్య శాఖ అధికారులు తీసుకుంటున్నారు.

పంపిణీలో జాప్యానికి చోటివ్వద్దు

- మర్రి నర్సయ్య, మత్స్య కార్మిక సంఘ నాయకులు



జిల్లాలో సకాలంలో చేప పిల్లల్ని పంపిణీ చేసే విధంగా అధికారులు చ ర్యలు తీసుకోవాలి. అన్ని విధాలుగా వసతులు గల చెరువులను ఎంపిక చే యాలి. అర్హులైన మత్స్యకారులకు లైసెన్స్‌లు మంజూరు చేయాలి. కిసాన్ క్రెడిట్ కార్డులను ఇప్పించాలి.

పకడ్బందీగా పంపిణీ చేపడుతాం

- శివ ప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి మత్స్యశాఖ అధికారి,



జిల్లా వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి గాను పకడ్బందీగా ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతాము. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా దృష్టి సారించాము. ఇప్పటికే జిల్లాలో చేప పిల్లల పంపిణీ లక్ష్యాన్ని నిర్ణయించాము. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర స్థాయిలో టెండర్ల ప్రక్రియను నిర్వహిస్తున్నాము.

మున్నూరు కాపు సంక్షేమానికి ప్రత్యేక కృషి

జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్



దావ వసంతతో మున్నూరు కాపు సంఘ నాయకులు

జగిత్యాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపుల సంక్షేమానికి అవ సరమైన ప్రత్యేక కృషిని చేస్తున్నానని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ అన్నారు. బుధవారం పట్టణంలోని శీలం వాడ హనుమాన్ మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. మున్నూరు కాపు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్న చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్‌ను, హ నుమాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు శీలం ప్రవీణ్‌లను సభ్యులు మ ర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో, బంగారు తెలంగాణ నిర్మాణంలో మున్నూరు కాపుల పాత్ర కీలకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మార్కెట్ క మిటీ మాజీ చైర్మన్ ప్రియాంక ప్రవీణ్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్య క్షుడు రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ, నాయకులు ఓంకార్, శంకర్, రవి, గంగాధర్, వేణు, రాజు, సుధీర్, నారాయణ, రమేశ్, సంతోష్, నర్సయ్య, రాయమల్లు, కిషన్ పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



పురాణీ పేట ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

జగిత్యాల టౌన్, జూలై 17 :హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి వేడు కలను భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే దేవా లయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని మడేలేశ్వర స్వామి, మహా లక్ష్మి అమ్మవారి ఆలయాల్లో మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వ హించారు. పురాణీ పేటలోని శ్రీ లక్ష్మీనృసింహా స్వామి ఆలయంలో స్వామి వారి మూల విరాట్టుకు 1,008 కొబ్బరికాయలు కొట్టి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. చింతకుంట చెరువు సమీపంలో ఉన్న ధన్వంతరీ ఆలయంలో భక్తుల ఆధ్వర్యంలో పల్లకి సేవతో పాటు ప్రత్యేక భజన కార్యక్రమాలు చేప ట్టారు. పోచమ్మ, ఎల్లమ్మ, మహాలక్ష్మమ్మ, తాతమ్మ దేవాలయాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధాకారి సమీయొద్దిన్

భీమారం, జూలై 17: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని జిల్లా వైద్యాధికారి సమీయొద్దీన్ అన్నారు. భీమారం మండల కేంద్రంలో వాతావరణ మార్పుల వల్ల సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ డెంగ్యూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటింటికీ తిరిగి పరిశీలించి, నీటి నిల్వలను తొలగించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజ లకు డెంగ్యూ, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిం చారు. జ్వరం లక్షణాలు ఉన్నవారి బ్లడ్ శాంపిళ్లను సేకరించి మేడిపల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రానికి పరీక్షల నిమిత్తం పంపించారు. డెంగ్యూ వచ్చినవారి ఇళ్లల్లో స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్ర, సిబ్బంది ఇళాయత్ బేగ్, తిరుపతిరెడ్డి, సుశీల, సుమలత, రాధ, సంధ్య, లావణ్య, ప్రమోద్ పాల్గొన్నారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు సన్మానం



నేరెళ్ల శారదను సన్మానిస్తున్న నాయకులు

జగిత్యాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బా ధ్యతలు చేపట్టిన నేరెళ్ల శార దను బుధవారం జిల్లాకు చెందిన పలువురు నాయ కులు సన్మానించారు. హైద్రా బాద్‌లోని బుద్ధ భవన్‌లో ప దవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నేరెళ్ల శారధను టీపీసీసీ ఎస్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్ మంద భీమ్‌రెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కన్వీనర్ తుల అరుణ్ కుమార్‌లు కలిసి శాలు వతో సత్కరించారు. మహిళల అభ్యున్నతి, వారి జీవితాలను మె రుగుపర చడంలో శారద క్రియా శీల పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



వరదకాలువలోకి చేరుకున్న వర్షపు నీరు

చెరువులకు జలకళ

మల్యాల, జూలై 17: మండలంలోని చెరువులు, కుంటలు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి జలకళను సంతరించుకున్నాయి. నిండుగా వర్షపు నీటితో నిండిపోయయాయి. వర్షాకాలం ప్రారంభం అయినప్పటి నుంచి వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతాంగం దాదాపు రెండు గంటల పాటు కురిసిన వర్షానికి ఊపిరి పీల్చుకున్నారు. వర్షపు నీటితో వరదకాలువలోకి నీళ్లు చేరుకున్నాయి. సాగు పనులు ముమ్మరం చేశారు. కాగ వర్షంకు ప లు గ్రామాల్లో రహదారులు కోతలకు గురి అయ్యాయి. గుంతలతో అసౌక ర్యంగా మారాయి.



నిండుగా మల్యాల మత్తడి చెరువు

ఏక కాలంలో రుణమాఫీ చరిత్రాత్మక నిర్ణయం

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, జూలై 17 : అన్నదాతకు ఏక కాంలో రెండు లక్షల రుణమాఫీ అమలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయ మని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం ని ర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఇది వరకే ఆలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు కూడా పూర్తి చేశామ న్నారు. నియోజకవర్గంలోని మరో తొమ్మిది ఆలయాల అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. దేశానికి రైతే వెన్నముక అని, రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారన్నా రు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గోళి శ్రీనివాస్, కౌన్సిలర్లు కోరె గంగ మల్లు, కూసరి అనీల్, కూతురు రాజేష్, వొద్ది శ్రీలత రాంమోహన్ రావు, నాయకులు మల్లేశం, రఘపతి, రాజన్న, సురేష్‌రెడ్డి, రాజు ఉన్నారు.

పట్టణంలో పెరుగుతున్న వీధి కుక్కల బెడద

జంతు సంరక్షణ శాలకు తరలించాలని వేడుకోలు

జగిత్యాల టౌన్, జూలై 17: జగిత్యాల పట్టణంలో వీధి కుక్కలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గతం వారం రోజులుగా పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీ, పురాణీ పే ట, వాణీ నగర్, టవర్‌సర్కిల్, విద్యానగర్, చిలుకవాడ, గాంధీనగర్ తదితర వీధుల్లో కుక్క ల బెడదతో ప్రజలు గాయాల పాలవుతున్నారు. గుంపులు గుంపులుగా కుక్కలు వీధుల్లో సంచారం చేస్తూ చిన్నారులపై దాడులకు పాల్పడుతున్నాయి. పట్టణంలోని పలు ప్రాంతా లకు చెందిన వ్యక్తులు నిత్యం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని కుక్కకాటుకు వ్యాక్సిన్‌ను సై తం తీసుకుంటున్నారు. గతంలో పోచమ్మ వాడలో ఇద్దరు చిన్నారులై కుక్కలు దాడి చేసిన ఘటన చోటు చేసుకోగా తాజాగా హౌజింగ్ బోర్డు కాలనీలో ఓ వృద్ధుడిపై కుక్కలు దాడి చే యగా స్వల్ప గాయలతో బయటపడ్డాడు. కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కో రుతూ కౌన్సిలర్లతో పాటు బీజేపీ నాయకురాళ్లు కమిషనర్‌తో పాటు చైర్ పర్సన్‌కు వినతి పత్రాలు సైతం అందజేశారు. అయినప్పటికి అధికారులు మాత్రం నేటికి రక్షణ చర్యలు చే పట్టకోవడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇప్పటికైనా బల్దియా అధికారులు స్పందించి వీధి కుక్కలను జంతు సంరక్షణ కేంద్రాల కు తరలించేలా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

న్యాయవాదులకు సన్మానం

రాయికల్, జూలై 17: రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ న్యాయవాది దినోత్సవం సంద ర్భంగా పట్టణంలోని న్యాయవాదులకు బుధవారం స న్మానం చేశారు. ఈ సందర్భంగా న్యాయ వాదులు చే స్తున్న కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



న్యాయవాదులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గురువుకు విశిష్ట స్థానం

రాయికల్, జూలై 17: సనాతన ధర్మంలో గురువుకు విశిష్ట స్థానం ఉందని ఆర్‌ఎస్‌ఎస్ రాయికల్ ఖండ సం పర్క్ ప్రముక్ పందిరి లక్ష్మీనర్సయ్య అన్నారు. మండలం లోని దావన్‌పెల్లి గ్రామంలో బుధవారం ఆర్‌ఎస్‌ఎస్ ఆ ధ్వర్యంలో గురు పూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, విశ్వ గురు భారత్ ధ్యేయంగా సంఘం పని చేస్తుందని, హిందూ గురు పరంపర విశ్వానికి ఆద ర్శమని, వ్యాస గురు పౌర్ణమి ప్రత్యేకతను వివరించారు. సనాతన ధర్మానికి, త్యాగానికి, సమర్పణ భావానికి ప్రతీక అయిన భగవధ్వజాన్ని ఆర్‌ఎస్‌ఎస్ గురువుగా స్వీకరించి ఆరాధిస్తుందని అన్నారు. జిల్లా ఎస్టీ సెల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బానావత్ తిరుపతి నాయక్, ధర్మ జాగరణ ప్రముఖ్ తిరుకోవెల సురేందర్, గంగాధర్, రాములు, లో కేష్, బలరాం రాజు, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒప్పంద కార్మికుల నిరసన

వేములవాడ కల్చరల్, జూలై 17: రాజన్న ఆలయంలోని పలు విభాగాల్లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులు బుధవా రం రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం తెలిపారు. జూన్‌కు సంబంధించిన వేతనం ఇంతవరకు తమకు చెల్లించ లేదని 40 మంది కార్మి కులు అరగంటసేపు బైఠాయించారు. వేతన చెల్లింపుల్లో జా ప్యం చేస్తున్నారని శానిటేషన్, గోశాల, ఇంజనీరింగ్ విభా గాల చెందిన కార్మికులు ఆరోపించారు.

విషయం తెలుసుకున్న ఈవో వినోద్ రెడ్డి సంబంధిత ఏజెన్సీలను మందలిం చినట్లు తెలిసింది. ఇకపై ప్రతీనెల 10 తేదీలోగా వేతనం వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ని రసన విరమించారు.

పంచాయతీల్లో నిధుల్లేక..
వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ కాక..!

● పంచాయతీల వైపు కన్నెత్తి చూడని ప్రత్యేకాధికారులు ● పొంచి ఉన్న వ్యాధులు...పారిశుధ్య సిబ్బందికి అందని జీతాలు



తుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం

కథలాపూర్, జూలై 17 : ఓ వైపు పంచాయతీలకు ఏడాది కాలంగా నిధుల వి డుదల లేకపోవడం..మరో వైపు వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ కాకపోవడం కార ణంగా పల్లెల్లో ప్రమాద ఘంటికలు మోగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామా ల్లో పారిశుధ్యం మెరుగు పరచాలని అధికారులు పంచాయతీ కార్యదర్శులపై ఒ త్తిడి తెస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. క్షేత్రస్థాయిలో ఎక్కడ వేసిన చె త్త వేసిన అక్కడే అనే దుస్థితి ఎదురైంది. అటు రాష్ట్రం ఇటు కేంద్రం నుంచి పం చాయతీలకు రావాల్సిన నిధులు కేటాయించక పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. వర్షాలు లేక పోవడం వల్ల దోమల బెడద తీవ్రమైందని మండల ప్రజలు ఆం దోళన చెందుతున్నారు.

● పంచాయతీల వైపు కన్నెత్తి చూడని స్పెషల్ ఆఫీసర్లు

గత ఫిబ్రవరిలో సర్పంచుల పదవీకాలం పూర్తి కాగానే ప్రభుత్వం పల్లెల్లో పరి పాలన సాగించడానికి ప్రత్యేకాధికారులను నియమించింది. స్థానిక పంచాయతీ కార్యదర్శితో కలిసి స్పెషల్ ఆఫీసర్ జాయింట్ ఖాతా తెరిచారు. మండలంలోని 19 గ్రామాలకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేకాధికారులను నియమించగా వారు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారు. రెండేళ్ల నుంచి రాష్ట్ర గ్రాంటు, ఏడాది నుంచి కేంద్ర గ్రాంటు విడుదల చేయకపోవడంతో ఖాతాల్లో పైసా లేకుండా ఉం ది. ఈ క్రమంలో ప్రత్యేకాధికారులు పంచాయతీల వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులే ఇంటి ప న్నులతో నల్లాల మరమ్మతులు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేస్తున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో నాలుగు మాసాల నుంచి పారిశుధ్యం సిబ్బందికి వేత నాలు నిలిచిపోయాయి. దీంతో సిబ్బంది పనులు మానేయడంతో ఎక్కడి చెత్త అ క్కడే పేరుకుపోతోందని పలు గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. వర్షాకాలం ఆ రంభమైన నేపథ్యంలో మురికి కాలువల్లో మట్టి పేరుకుపోయి దోమల రొద తీవ్రమైంది. కనీసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడానికి డబ్బులు లేకపోవడంతో ఆ ప్రక్రియ కూడా చేపట్టలేదు.



పారిశుధ్యం పనులు పర్యవేక్షిస్తున్న ఎంపీవో


● భర్తీ కాని వైద్య సిబ్బంది పోస్టులు

ప్రస్తుత సీజన్‌లో ఏ క్షణంలో ఏ రోగాలు విజృంభిస్తాయో తెలియని విషమ పరిస్థితి. డెంగీ, విష జ్వరాలు, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు ప్రబల డానికి ఆస్కారం ఉంది. అయితే వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాల్సిన ఉం ది. కానీ హెల్త్ అసిస్టెంట్, రెండో ఏఎన్ఎం పోస్టులు అంబారిపేట, కథలాపూర్ పీహెచ్‌సీల్లో ఖాళీగా ఉండడంతో విధి లేని పరిస్థితుల్లో ప్రజలు ప్రైవేట్ ఆసుప త్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి దాపురించింది.

● నిధులు రాగానే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం

ప్రవీణ్, ఎంపీవో

కేంద్ర, రాష్ట్ర గ్రాంట్లు పంచాయతీలకు విడుదల కాగానే స్పెషల్ డ్రైవ్‌లు పా రిశుధ్య నిర్వాహణ కోసం ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుతం గ్రామపంచాయతీల్లో అం దుబాటులో ఉన్న కొద్దిపాటి నిధులతో పనులు చక్కబెడుతున్నాం. దోమల నివా రణకు ఫాగింగ్, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం, మురికి కాలు వల్లో బ్లీచింగ్ చల్లడానికి చిన్న పంచాయతీలకు ఇబ్బందిగానే ఉంది.







సింగరేణి రిటైర్డ్ కార్మికుడి ఆత్మహత్య

పెద్దపల్లి రూరల్, జూలై 17: మండలంలోని రాగినేడుకు చెందిన నక్క కొమురయ్య (85) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నినెలల క్రితం కొమురయ్య భార్య రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఒంటరి తనాన్ని భరించలేక మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కూతురు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.





రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

వేములవాడ టౌన్, జూలై 17: కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన లో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన వేములవాడ మండలం అగ్రహారం గ్రామ శివారులో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అగ్రహారం నుంచి నంది కమాన్ వైపు ద్విచక్ర వాహనంపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధనుంజయ్, పఠాన్ అనే ఇద్దరు వ్యక్తులు వెళుతుండగా కారు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. దీంతో ద్విచక్రవాహనంపై వెళుతున్న ధనుంజయ్, పటాన్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

ధర్మారం, జూలై 17: మండలంలోని దొంగతుర్తి గ్రామానికి చెందిన కారపూరి రాజ్‌కుమార్ (20) అనే యువకుడు బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రాజ్‌కుమార్ మద్యానికి, సిగరెట్లుకు బానిసయ్యాడు. గమనించిన తండ్రి మొగిలి సిగరెట్లు, మద్యం తాగడం మానెయ్యమని మందలించాడు. దీనితో జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి మొగిలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

గొర్లు, నాటు కోళ్లు అపహరణ

కోనరావుపేట, జూలై 17: మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన గొర్లు, రామన్నపేట గ్రామానికి చెందిన మరో రైతు నాటుకోళ్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల భూమయ్య అనే రైతుకు చెందిన లక్ష రూపాయల విలువల గొర్లు, రామన్నపేట గ్రామానికి చెందిన భూమయ్యకు సంబంధించిన 25 నాటు కోళ్లను తమ పొలం వద్ద ఉంచారు. మంగళవారం రాత్రి ఆటోలో వచ్చి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలిపారు. కోనరావుపేట ఎస్సై ఆంజనేయులుకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నట్లు తెలిపారు.







ఓసీపీ-2లో ఇద్దరు కార్మికుల సజీవ సమాధి

- మరో ఇద్దరు కార్మికులకు గాయాలు

రామగిరి, జూలై 17: సింగరేణి ఆర్జీ-3 డివిజన్ పరిధి ఓసీపీ-2లో ఇద్దరు కార్మికులు సజీవ సమాధి అయ్యారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లో ఈ ఘటన చోటు చేసుకుంది. బుధవారం సెకండ్ షిప్టులో క్వారీలోని హైవాల్ వద్ద పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులు చేస్తుండగా ఒకేసారి మట్టి కూలింది. ఈ ఘటనలో సింగరేణి టెక్నీషియన్(ఫిట్టర్) ఉప్పుల వెంకటేశ్వర్లు(58), జనరల్ మజ్దూర్ కార్మికుడు గాదం సాగర్(55) మట్టిలో కూరుకుపోయి సజీవ సమాధి అయ్యారు. మరో ఇద్దరు జనరల్ మజ్దూర్ కార్మికులు శ్రీనివాస్‌రాజ్, మాదాం సమ్మయ్యలకు తీవ్రగాయాలయ్యాయి. క్వారీలోని సౌత్ కోల్ ఏరియాలో సైడ్‌వాల్ లోపల పైప్ లీకేజీ మరమ్మతులు చేస్తుండగా అకస్మాత్తుగా వెంకటేశ్వర్లు, విద్యాసాగర్‌లపై హైవాల్‌లో బురద మట్టి(ఓబీ) వర్షానికి నాని పెద్దమొత్తంలో కూలింది. దీంతో వారు సజీవ సమాధి అయ్యారు. అక్కడే పనిచేస్తున్న శ్రీని వాస్ రాజ్, మాదాం సమ్మయ్యలపై కూలిన మట్టిలో వచ్చిన బండరాళ్లు తగల డంతో తీవ్రంగా గాయపడ్డారు. క్వారీలోని మిగతా కార్మికులు ఘట నా స్థలానికి చేరుకొని కూలిన మట్టిని షావల్ సహాయంతో తొలగించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. గాయపడిన కార్మికులను తొలుత స్థానిక సెంటినరీకాలనీలోని డిస్పెన్సరీలో ప్రథమ చికిత్స అందించి తర్వా త గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఉప్పుల వెంకటేశ్వర్లు హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన వ్యక్తి కాగా గాదం విద్యాసా గర్ గోదావరిఖనికి చెందిన వ్యక్తి. మృతదేహాలను గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి మార్చ్యూరీకి తరలించారు.



గాయపడిన ఎర్ర శ్రీనివాసురాజ్, మాదాం సమ్మయ్య, బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



ఉప్పుల వెంకటేశ్వర్లు(ఫైల్), జి విద్యాసాగర్(ఫైల్)

● ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2లో కక్ష సాధింపులు ఎక్కువగా జరుగుతు న్నాయని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వెంకటేశ్వర్లును కక్ష సాధింపు ధోరణిలో భాగంగానే షిఫ్ట్ మార్పు చేప ట్టారనే ఆరోపణలు వ్యక్తం అవుతు న్నాయి. పంప్ సెక్షన్‌కు మార్పు చేయ డం మూలంగానే ఈ ఘటనకు ఆస్కారం ఏర్పడిందని కార్మికనేతల నుం చి బలంగా వినిపిస్తోంది. షిఫ్టు మార్పుతోనే ఇటీవల ఆంజనేయులు గుండెపోటుతో మృతి చెందినట్లు సింగరేణిపై ఆరోపణలు ఉన్నాయి. వరు స ప్రమాదాలకు సింగరేణి బాధ్యత వహించాలని యూనియన్ నాయకు లు డిమాండ్ చేస్తున్నారు.

● **బాధిత కుటుంబాలకు పరామర్శ..**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2లో బుధవారం హైవాల్ కూలిన ప్రమాదంలో సజీవ సమాధి అయిన ఉప్పుల వెంకటేశ్వర్లు, గాదం విద్యాసాగర్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి ధైర్యం చెప్పారు. గాయపడిన శ్రీనివాస్‌రాజ్, మాదం సమ్మయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో యూనియన్ నాయకులు గౌతం శంకరయ్య, ఎంఆర్‌సీ రెడ్డి, యాదగిరి సత్తయ్య, అరకాల ప్రసాద్, కోట రవీందర్‌రెడ్డి, కుమార్, కార్మికులు ఉన్నారు.

24 గంటల వ్యవధిలో భార్యాభర్తల మృతి

- మానకొండూర్ మండలం బంజెరుపల్లిలో విషాదం



తోట మల్లయ్య, రాజలచ్చమ్మ(ఫైల్)

మానకొండూర్, జూలై 17: కష్టసుఖాల్లో భార్యాభర్తలు కలిసిమెలిసి బతికారు.. ఒకరిని విడిచి ఒకరు ఉండలేక 24 గంటల వ్యవధిలో ఇద్దరూ మృతి చెందారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని కొండపల్కల శివారు గ్రామమైన బంజెరుపల్లిలో భర్త మృతిని తట్టుకోలేక భార్య హఠాన్మరణం చెందింది. కొండపల్కల శివారు గ్రామం బంజెరుపల్లికి చెందిన తోట మల్లయ్య (75) అనే వృద్ధుడు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. కాగా బుధవారం మల్లయ్య అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా భార్య తోట రాజలచ్చమ్మ (70) భర్త మృతిని తట్టుకోలేక హఠాన్మరణం చెందింది. బుధవారం సాయంత్రం భార్యాభర్తల అంత్యక్రియలు పూర్తిచేశారు. ఇద్దరి మృతితో పండుగపూట గ్రామంలో విషాదం నెలకొంది.

పిచ్చికుక్కల దాడిలో 20మందికి గాయాలు

హుజూరాబాద్, జూలై 17: హుజూరాబాద్ పట్టణంలోని పలు వీధుల్లో బుధవారం పిచ్చి కుక్కల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. పట్టణంలోని విద్యానగర్, గాంధీనగర్, ప్రతాపవాడ, మామిండ్లవాడ, కిందివాడ తదితర కాలనీల్లో వీధి కుక్కలు ఎక్కువయ్యాయి. రోడ్డుపై వెళ్తున్న బాటసారులను గాయాల పాలు చేస్తున్నాయి. పట్టణంలో 20మందికి కుక్కల దాడిలో గాయాలు కాగా వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడి మృతి

వీణవంక, జూలై 17: మండలంలోని కొర్కల్ గ్రామానికి చెందిన మడిపల్లి మొగులయ్య (68) అనే వృద్ధుడిని ట్రాక్టర్ ఢీకొనగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు వివరాల ప్రకారం.. మొగులయ్య మంగళవారం రాత్రి సొంత పనిమీద శ్రీరాములపేట గ్రామానికి వెళ్ళి తిరిగి వస్తున్నాడు. మార్గం మధ్యలో నర్సింహులపల్లి గ్రామానికి చెందిన వంతడుపుల సమ్మయ్య తన ట్రాక్టర్‌తో వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో మొగులయ్యకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి కూమారుడు మడిపల్లి నరేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

ప్రమాదవశాత్తు యువకుడి మృతి

మల్యాల, జూలై 17: బహిర్భూమికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు వరి పొలంలో జారి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముత్యంపేటకు చెందిన మల్యాల గంగాధర్(40)అనే వ్యక్తి బుధవారం తోటి మిత్రులతో కలిసి కొండగట్టు సమీపంలోని మారుతీ టౌన్ షిప్ వద్ద విందు చేసుకున్నారు. అనంతరం కాసేపటికి బహిర్భూమికి వెళ్లి అక్కడి నుంచి వరి పొలం వద్దకు వెళ్లగా అక్కడ ప్రమాదవశత్తూ కాలు జారి పొలంలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



శ్రావణి(ఫైల్)

భీమారం, జూలై 17: భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన తిపిరి శ్రావణి(27) అనే వివాహిత బుధవారం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. బార్యాభర్తల మధ్య మనస్పర్ధలతో శ్రావణి బుధవారం ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన భర్త నరేష్ స్థానికుల సహాయంతో హుటాహుటిన జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లాడు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు శ్రావన్స్(4), రుద్రాన్స్(1) ఉన్నారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అప్పటివరకు అందరితో కలివిడిగా ఉన్న శ్రావణి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం తన ఇద్దరు పిల్లలతో పాటు కుటుంబీకులకు కడుపుకోతను మిగిల్చింది.

గంజాయి నిందితుడి అరెస్ట్

వేములవాడ టౌన్, జూలై 17: ఆరు నెలలుగా తప్పించుకు తిరుగుతున్న గంజాయి నిందుతుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ బుధవారం వెల్లడించారు. వేములవాడ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జనవరి 31వ తేదీన గంజాయితో పట్టుబడ్డ సాయికుమార్, ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్, రమేష్‌లను విచారించారు. దీంతో సదరు నలుగురు వ్యక్తులు మరో నలుగురు అమీర్, వెంకటేష్, అభి, రవిల నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. దీంతో అమీర్, వెంకటేష్, అభి, రవిలను విచారించగా చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట అఖిల్ గంజాయిని సరఫరా చేస్తున్నట్లు విచారణలో పోలీసులకు తెలిపారు. ఈ మేరకు అందరిపై కేసు నమోదు చేశామని అప్పటి నుంచి పరారీలో వున్న తోట అఖిల్‌ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

ఎస్సారెస్పీలోకి కొనసాగుతున్న వరద

జగిత్యాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరుగుతోంది. బుధవారం వరద నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీలోకి 4,468 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 90.323 సామర్థ్యానికి ప్రస్తుతం 13.833 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 22.866 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 436 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్ 1వ తేది నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 8.212 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా, 1.898 టీఎంసీల నీటిని వివిధ అవసరాల నిమిత్తం వ్యయం చేశారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకుడి ఆత్మహత్యాయత్నం



చందుర్తి జూలై 17: గంజాయి కేసు విషయంలో పోలీసులు తనను అన్యాయంగా తీసుకొచ్చారని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకుడు బుధవారం ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఏడాది జనవరిలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో తొమ్మిది మందిపై నమోదైన గంజాయి కేసులో చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట అఖిల్ నిందితుడిగా ఉన్నాడు. అప్పటి నుంచి అఖిల్ పరారీలో ఉండగా పోలీసులు గాలిస్తున్నారు. అఖిల్ గ్రామంలో ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వేములవాడ రూరల్ పోలీసులకు అప్పగించారు. వారు వేములవాడకు తరలించేందుకు సిద్ధమవ్వగా తన వద్ద ఉన్న బ్లేడ్‌తో అఖిల్ ఎడమ చేతిపై, కుడి కాలుపై కోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది అడ్డుకున్నారు. చికిత్స నిమిత్తం చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి అంబులెన్స్‌లో వేములవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం అఖిల్ మాట్లాడుతూ పోలీసులు తనను అన్యాయంగా పట్టుకొచ్చారని, అందుకనే చేయి, కాలుపై బ్లేడుతో కోసుకున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆత్మహత్యకు యత్నించిన తోట అఖిల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

మస్కట్‌లో యువకుడి ఆత్మహత్య

- మృతదేహాన్ని స్వగ్రామం తెప్పించాలని వేడుకోలు



విజయ్ (ఫైల్)

వేములవాడ టౌన్, జూలై 17: వేములవాడ రూరల్ మండలం అచ్చనపల్లి గ్రామానికి చెందిన యువకుడు మస్కట్ (ఓమన్)లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు బుధవారం తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన మాదాసు విజయ్(33) అనే యువకుడు నాలుగు సంవత్సరాలుగా మస్కట్ దేశానికి ఉపాధి నిమిత్తం వెలుతూ వస్తున్నాడు. ఆరు నెలల క్రితం స్వగ్రామానికి వచ్చి తిరిగి వెళ్లిన విజయ్ ఈ నెల 13వ తేదీన తను ఉంటున్న రూమ్‌లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పుల బాధతోనే మృతి చెందినట్లు పలువురు చెప్పగా మస్కట్‌లో ఓ ఆంధ్రా అ మ్మాయితో పరిచయం అయిందని, ఆమెతో కొంతకాలంగా సహజీవనం చేస్తున్నాడని వారి ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఆత్మహత్య చేసుకునేందుకు దారి తీసిందని గ్రామస్థులు చెబుతున్నారు. చేతికి అందిన కొడుకు ఏడారి దేశంలో మృతి చెందడంతో మృతుడి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజయ్ తల్లిదండ్రులు దేవయ్య, మంజుల వేడుకుంటున్నారు.

ఒకే గదిలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలు



ముత్యంపేటలో ఒకే గదిలో కూర్చున్న మూడు అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలు, టీచర్లు

మల్లాపూర్, జూలై 17: మాతా శిశు సంరక్షణలో భాగంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం నుంచి ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు వయసున్న పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్య నేర్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కానీ పలు కేంద్రాల్లో సమస్యలు తిష్ట వేశాయి. కనీసం సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కేంద్రాలు నిర్వహింస్తున్నారు. దీంతో చిన్నారులు, గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఒకే గదిలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలను టీచర్లు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిచండానికి స్వంత భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. స్వంత భవనాలు లేని కేంద్రాలకు ప్రతి నెలా రూ. వెయ్యి చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. కనీస సౌకర్యాల్లేని ఒక అద్దె గదిలో కొనసాగుతున్న దానిలో మూడు కేంద్రాల్లోని చిన్నారులు, గర్భిణులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి అద్దె గదిలోనే సామగ్రిని భద్రపర్చడం, ఒక పూట భోజనం వండి పెట్టడం, చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించడం వంటి పనులన్నీ ఒకే చోటే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ఇరుకు గదిలో చిన్నారులకు ఊపిరి ఆడని పరిస్థితి చేస్తుంది. మూత్రశాలలు, నీటి సరఫరా తదితర సౌకర్యాలు లేని ఇరుకైన అద్దె గదిలో నిర్వహిస్తున్న కేంద్రాలకు పిల్లలను పంపడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదని ఆరోపణాలు లేకపోలేదు. ఒక గదిలో మూడు కేంద్రాల నిర్వహన గురించి అంగన్‌వాడీ సూపర్ వైజర్ శంకరమ్మను వివిరణ కోరగా తర్వలోనే విడివిడిగా నిర్వహించెందుకు ప్రయత్నలు చేస్తున్నమన్నారు. కేంద్రాలను నిర్వహించడానికి తగిన గదులను పరిశీలిస్తున్నమని, విద్యార్థులకు గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు.

తల్వార్‌తో విన్యాసాలు చేస్తున్న యువకుడి అరెస్ట్

సిరిసిల్ల క్రైం, జూలై 17: ద్విచక్రవాహనాలపై చక్కర్లు కొడుతూ తల్వార్, కత్తులతో విన్యాసాలు చేస్తున్న సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌కు చెందిన తోటిచర్ల సాయివర్ధన్(22) అనే యువకుడిని బుధవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. విన్యాసాలకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రాంలో అప్‌లోడ్‌చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు సమాచారం అందడంతో వెంటనే అతనిపై ఆయుధాల చట్టం కింద కేసు నమోదుచేసి అరెస్ట్‌చేశామని సీఐ తెలిపారు. యువకుడి వద్ద తల్వార్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

ఒప్పంద కార్మికుల నిరసన

వేములవాడ కల్చరల్ , జూలై 17: రాజన్న ఆలయంలోని పలు విభాగాల్లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులు రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. జూన్ నెలకు సంబంధించిన వేతనం ఇంతవరకు తమకు చెల్లించలేదని 40 మంది కార్మికులు సుమారు అరగంటసేపు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. శానిటేషన్, గోశాల, ఇంజనీరింగ్ విభాగాల చెందిన కార్మికులు తమ వేతన చెల్లింపులో జాప్యం జరిగిందని నిరసన వ్యక్తం చేయగా విషయం తెలుసుకున్న ఈవో వినోద్ రెడ్డి సంబంధిత ఏజెన్సీలను మందలించినట్లు తెలిసింది. ఇకపై ప్రతినెల 10 తేదీ లోపు వేతనం వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడంతో కార్మికులు నిరసనను విరమింపచేసినట్లు ఈవో తెలిపారు.

ఊపందుకున్న వరినాట్లు

- గంగాధరలో 13.5 సెం.మీ వర్షపాతం నమోదు
- పత్తికి ప్రతికూలం.. వరికి అనుకూలం



లక్ష్మిదేవిపల్లిలో నాట్లు వేస్తున్న మహారాష్ట్ర కూలీలు

గంగాధర, జూలై 17: మండలంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. కొన్ని రోజులుగా వర్షానికై ఎంతో ఆశతో ఎదురు చూసిన రైతన్నలకు రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి సంతోషం వ్యక్తం చేశారు. సాగునీటి కోసం తండ్లాడిన రైతులకు వర్షానికి పొలాల్లో నిలిచిన నీటిని వినియోగించుకున్నారు. నీరు భూమిలోకి ఇంకక ముందే గంగాధర, కురిక్యాల, లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్, ఉప్పరమల్యాలతో పాటు పలు గ్రామాల్లో రాత్రి నుంచి తెల్లారే వరకు మడులను ట్రాక్టర్లతో దున్నించారు. దీంతో పది రోజులుగా నాట్లకు వచ్చిన నారు వేయడానికి సిద్ధమవడంతో రైతులు కూలీలను వెదకే పనిలో పడ్డారు. మరో వైపు ఎడతెరిపిలేకుండా రెండు గంటల పాటు కురిసిన వర్షానికి పొలం గట్టన్నీ తెగిపోయాయి. గంగాధర మండలంలో 13.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బావుల్లో అడుగునున్న నీరు వర్షంతో క్రమక్రమంగా పెరుగుతోం ది. మండలంలో కురిసిన వర్షం పత్తికి ప్రతికూలంగా మారింది. పత్తి రెండో దశ కలుపు తీయడానికి సిద్ధంగా ఉండి వర్షం లేక భూమి ఎండి పోవడంతో కలుపు తీయడానికి వీలుపడలేదు. పత్తిలో ఏపుగా పెరిగిన కలుపు మొక్కలు రైతులను కలవర పెట్టింది. ఇటీవల కురిసిన వర్షంతో చుట్టుపక్కల మండలాల నుంచి పత్తి కలుపుతీయడానికి కూలీలను రప్పిస్తున్నారు. వర్షం పత్తి రైతుకు ఎంతో ఉపయోగపడిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల వరకు భూమిలో పదను ఉండనుండగా కూలీలు ఎప్పుడు దొరికితే అప్పుడు కలుపు తీయించి అడుగు మందుకు వేయడానికి రైతులు సిద్ధం చేసుకుంటున్నారు. ఇక వరి నాట్లు వేయడానికి మండలంలో పలు గ్రామాల్లో బీహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన కూలీలు పనుల్లో పూర్తిగా బిజీగా ఉండి నాట్లు వేయడానికి రైతులకు తేదీలను ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలతో స్థానిక కూలీలకు పని అడపదడపా లభిస్తుండగా, వారి పద్ధతిలోనే ఇక్కడి కూలీలు ఎకరాకు గుత్తగా మాట్లాడుకుని నాట్లు వేస్తున్నారు. దీంతో రైతుకు నాట్లు వేయడాని గతంలో మాదిరిగా వరి పరచడానికి మగ కూలీ తప్పింది. పదిహేను రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు మండలంలో కురిసిన భారీ వర్షంతో సంతోషం వ్యక్తం చేస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

అప్రమత్తతే శ్రీరామ రక్ష

● సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం
● పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
● దోమలు పెరగకుండా చూసుకోవాలి
● గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న అధికారులు



నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న సిబ్బంది

వెల్గటూర్, జూలై 17: దోమలు చిన్నవే కానీ వాటి వలన వచ్చే జబ్బులు మాత్రం పెద్దవే. వర్షాకాలం ప్రారంభం అయిందంటే దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. తద్వారా వ్యాధులు కూడా అంతే మొత్తంలో వ్యాప్తి చెందుతాయి. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వలన దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలతో ఆసుపత్రులకు చేరుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. వానా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులకు ఆదిలోనే అడ్డుకట్ట వేయకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదు. సీజనల్ వ్యాధులకు కారకమైన దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఎవరికి వారే ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు ప్రభలకుండా అరికట్టవచ్చు. ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిలువ ఉండకుండా చూడడం, మురుగు నీరు రాకుండా చూసుకోవడం అత్యంత ఆవశ్యకం. దోమకాటుతో డెంగీ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా, జికా వైరస్, మెదడు వాపు, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయి. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో వైద్య శాఖ ఆధ్వర్యంలో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, వెల్గటూర్, వైద్య శాఖ అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

● **డెంగీతో పొంచి ఉన్న ప్రమాదం..**

సీజనల్ వ్యాధుల్లో ప్రమాదకరమైనది డెంగీ. ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన డెంగీ వ్యాధి వస్తుంది. డెంగీ వ్యాధి ప్లైవీ అనే సూక్ష్మజీవి ద్వారా వ్యాపిస్తుంది. డెంగీకి కారణమైన దోమ నల్లగా ఉండి మచ్చలు ఉంటాయి. ఇది పగటి పూట మాత్రమే కుడుతుంది. ఈ దోమ కుట్టిన నాలుగు నుండి పది రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయట పడతాయి. ఈ దోమ కుట్టడం వలన రక్త కణాల సంఖ్య పడిపోయి ఒక్కోసారి మరణం వరకు దారి తీస్తుంది. ముందు జాగ్రత్త అవసరమని ఎవరికి వారు స్వంత వైద్యం చేసుకోవద్దని వైద్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మూతలు లేని నీటి ట్యాంకులు, రోడల్లపై నిలిచే మురుగు నీరు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ఇనుప డబ్బాలు, పగిలిన కుండీలు, కూలర్లలో నిలువ ఉండే నీటిలో డెంగీ కారక దోమలు పెరుగుతాయి. ఒక్కో డెంగీ దోమ మూడు సార్లు గుడ్లు పెడుతుంది. ఒక్కో సారి 300 చొప్పున మొత్తం 900 గుడ్లు పెడుతుంది. దాదాపు ఆరు నెలల వరకు గుడ్లు ఉంటాయి. ఒక్క సారి నీరు తగలగానే లార్వా ఉత్పత్తి జరిగి డెంగీ దోమగా రూపాంతరం చెందుతుంది. ఈ దోమలు పూర్తి స్థాయిలో వ్యాపించకుండా ఉండాలంటే నీరు నిలువ ఉండకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● **ఉమ్మడి మండలంలో డెంగీ కేసులు..**

ఉమ్మడి వెల్గటూర్ మండలంలో ఇప్పటి వరకు మూడు డెంగీ కేసులు నమోదు అయినట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు. ఎండపల్లిలో ఇద్దరికి, పాతగూడూర్‌లో ఒక్కరికి డెంగీ జ్వరం సోకినట్లు అధికారికంగా ప్రకటించినప్పటికీ అనధికారికంగా ఈ సంఖ్య ఎక్కువగానే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రైవేట్ ఆసుపత్రుల్లో జ్వరంతో చేరుతున్న వారి సంఖ్య ఈ మధ్య కాలంలో అధికంగా ఉంటోంది. గ్రామాలలో ఆర్ఎంపీ, పీఎంపీల వద్ద కూడా జ్వర బాధితుల సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. కాగా డెంగీ పాజిటివ్ వచ్చిన వారి ఇళ్లను జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, ఏఎంవో సత్యనారాయణ, మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్‌లు పరిశీలించి పైరిత్రిమ్‌ను స్ప్రే చేయించారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

● **అప్రమత్తత అవసరం**


- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్



వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తత చాలా అవసరం. ప్రతీ ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చుట్టు పక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలి. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూడడం ద్వారా సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చు.

మతిస్థిమితం లేని యువతిపై దాడి

- స్తంభానికి కట్టేసి కొట్టిన దుకాణాల యజమానులు



శిరీషను విద్యుత్ స్తంభానికి కట్టేసిన దుకాణాల యజమానులు

సిరిసిల్ల టౌన్, జూలై 17: మానవత్వం మరిచారు.. మతిస్థిమితం లేని యువతి అని తెలిసి కూడా చాక్లెట్లు దొంగతనం చేసిందని కట్టేసి కొట్టారు. దెబ్బలకు తాళలేక బక్కచిక్కిన ఆ యువతి అల్లాడినా వారి మనస్సు మాత్రం కరగలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం చోటు చేసుకున్న సంఘటన అక్కడున్న వారిని కలిచివేసింది. స్థానికుల వివరాల ప్రకారం... రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేటకు చెందిన జగిత్యాల శిరిషా పుట్టుకతోనే మతిస్థిమితం సరిగా ఉండేది కాదు. కొన్ని నెలలు క్రితం తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేర్పించగా కొంచెం ఆరోగ్యం కుదటపడడంతో తిరిగి సిరిసిల్లకు తీసుకొచ్చారు.. బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్‌నగర్ చౌరస్తా వద్ద ఉన్న ఓ పాన్‌షాప్‌లోని డబ్బాలో ఉన్న చాక్లెట్లు తీస్తుండగా షాప్ యజమాని పట్టుకున్నాడు. దీంతో యువతి తప్పించుకోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న కూరగాయాలు అమ్మే ఓ మహిళ, చికెన్ సెంటర్ యజమాని, మరో వ్యక్తి పట్టుకున్నారు. రాళ్లతో దాడి చేస్తుందని అక్కడే ఉన్న విద్యుత్ స్తంభానికి కట్టేసి విచక్షణ రహితంగా కొట్టారు. ఆ దెబ్బలకు తాళలేక యువతి అల్లాడింది. అక్కడ ఉన్న జనం పోగయ్యారు. యువతి గురించి తెలిసినవారు ఆమెకు మతిస్థిమితం లేదు వదిలేయాలని చెప్పారు. అయినా మతిస్థిమితం లేని యువతిపై దాడి చేయడాన్ని చూసిన ఓ వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో సంఘటన స్థలా నికి చేరుకున్న పోలీసులు యువతిని విడిపించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు.

వీహెచ్‌పీ కార్యకర్తల సమావేశం

ధర్మపురి, జూలై 17: ధర్మపురి పట్టణంలోని శ్రీ కర్ని అక్కపెల్లి కళ్యాణ మండపంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గజం రాజ్‌కుమార్ హాజరై కార్యకర్తలకు రాబోయే కార్యక్రమాలు గురించి మార్గదర్శనం చేశారు. వీహెచ్‌పీ స్థాపించి 60 ఏళ్ల పూర్తి అవుతున్న సందర్భంగా దేశంలోని అన్ని ప్రఖండాల్లో సమ్మేళనాలు నిర్వహించాలని కేంద్రీయ సమితి సూచించి నట్లు ఆయన తెలిపారు. పట్టణ, గ్రామాల్లో వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ సమి తులను ఏర్పాటు చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. యువత హిందూ ధర్మ రక్షణ కోసం సమయం ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షులుగా ముత్యపు రమేష్, ఉపాధ్యక్షులుగా పురంశెట్టి లచ్చన్న, గాదె లక్ష్మణ్, కార్యదర్శిగా వెలగందుల బుచ్చన్న, సహాయ కార్యదర్శిగా ఎడ్ల రాజేష్, సేవా ప్రముఖ్‌గా కలికోట రాజేష్, సత్సంగ్ ప్రముఖ్‌గా శీలం తిరుపతి, బజరంగ్ దళ్ సహా సంయోజక్‌గా ఆసం సురేష్‌ను నియమించారు. అలాగే మండల వీహెచ్‌పీ అధ్యక్షులుగా మామిడాల రవీందర్, ఉపాధ్యక్షులుగా మ్యాన పూర్ణచందర్, భజరంగ్ దళ్ మండల సంయోజక్‌గా సోమిశెట్టి సాయి ప్రసాద్, సహా సంయోజక్‌గా మల్లేశం, బీర్‌పూర్ మండల భజరంగ్ దళ్ సంయోజక్ బస్వరాజుల సంతోష్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో అల్లం దుర్గప్రసాద్, కస్తూరి రాజన్న, చుంచుకాల కిషన్, సోమిశెట్టి శివసాయి, కుమ్మరి తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత

మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రానావేణి సుజాత



మెట్‌పల్లిలోని పార్కులో గడ్డిని తొలగిస్తున్న మున్సిపల్ కార్మికులు

మెట్‌పల్లి, జూలై, 17 : పర్యావరణాన్ని రక్షించడం అందరు బాధ్యతగా తీసుకొని వనమహోత్సవంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రానావేణి సుజాత కోరారు. చైర్‌పర్సన్ సూచనల మేరకు మున్సిపల్ కమిషనర్ మోహన్ బుధవారం పట్టణంలోని కుప్ సింగ్ పార్కులో పిచ్చి గడ్డిని తొలగింప జేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కుప్ సింగ్ పార్కులో నిర్వహించే వనమహోత్సవ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో నిర్వహించే వనమహోత్సవానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో బాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణ, పరిసరాలలోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటి సంరక్షంచాలే స్థానిక నాయకులు తమ వార్డుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ముజీబ్, నిజాంబ, అశోక్, నరేష్, పాల్గొన్నారు.

ఘనంగా గోరింటాకు ఉత్సవం



గోరింటాకు ఉత్సవంలో పాల్గొన్న మహిళలు

రాయికల్, జూలై 17: రాయికల్ పట్టణంలోని కేశవనగర్ పద్మశాలి మహిళా యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం గోరింటాకు ఉత్సవాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఎలిగేటి లతిక మాట్లాడుతూ పురాణాల్లో గోరింటాకుకు ప్రత్యేక స్థానం ఉందని, ఏళ్ల నుంచి వస్తున్న సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పద్మశాలి యువజన సంఘం సభ్యులు ఎలిగేటి షర్మిల, గంట్యాల లక్ష్మి, వార్డు కౌన్సిలర్ ఎలిగేటి లతిక, బొమ్మకంటి పద్మ, ఆడెపు రమ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆశీస్సులతో సుపరిపాలన

వేములవాడ కల్చరల్, జూలై 17: ప్రజలకు సుపరిపాలన అందించేందుకు వేములవాడ రాజరాజేశ్వరస్వామి కృపకటాక్షాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా రాజన్న ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ముం దుగా వినాయకుని విగ్రహం వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. నంది విగ్రహం వద్ద పూజలు చేసి రాజన్న సేవలో నిమగ్నమయ్యారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం, ఆలయ ఈవో వినోద్‌రెడ్డి రాజన్న ప్రసాదాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ హైందవ సంస్కృతిలో సంప్రదాయాలకు పెద్దపీట వేయాలన్నారు. తొలి ఏకాదశితో తెలుగు పండగలు ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరావు, సిరిగిరి శ్రీరాములు మున్సిపల్ వైస్ చైర్మన్‌బింగి మహేష్ ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు



నరసింహ స్వామిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

ధర్మపురి, జూలై 17: ధర్మపురిలో తొలి ఏకాదశి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ నేతృత్వంలో ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, అర్చకులు శ్రీ లక్ష్మీ నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారలకు అభిషేకం, పంచోపనిషత్తులచే మహా క్షీరాభిషేకం, తలసీ అర్చన, విశేష పూజా, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వేద పారాయణదారు పాలెపు ప్రవీణ్‌శర్మ, అర్చకులు బూస ప్రవీణ్‌కుమార్, జన్మంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయాల్లో అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి వారలను దర్శించుకున్నారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మపురి మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్య, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

●తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ధర్మపురి గోదావరి నదిలో బుధవారం భక్తులు స్నానాలు ఆచరించారు. సమీపంలో గల శివుడి విగ్రహా లపై నదీ జలాలు పోసి అభిషేకం చేశారు. ఆలయాల్లో స్వామి వారలను అందంగా పూలతో అలంకరించారు.

అన్నదానం కోసం రూ 10 లక్షలు విరాళాలు

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరిగే నిత్యాన్నదానం కోసం హైదరాబాద్‌కు చెందిన బద్దం సునీత రూ 10,00,000 విరాళాలు అందించారు. గతంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణం కోసం రెండు మంగళ సూత్రాలు అందించారు. దాతలు ఈ నెల 13న అన్నదానం కోసం రూ 5,00,000, ఈ నెల 17న రూ 5,00,000 అందించారు. మండలంలోని జైనా గ్రామానికి చెందిన సంగెం మనోజ్ ఆలయ ఆవరణలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ జూనియర్ అసిస్టెంట్ దేవయ్యకు దొరికింది. వెంటనే ఆయన ఈవో శ్రీనివాస్‌కు అందించగా విచారించి భక్తుడికి అందించారు.

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

మల్లాపూర్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో తొలి ఏకాదశి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వాల్గొండ, మొగిలిపేట, వివిరావుపేట గోదావరి పరివాహక ప్రాంతాలలోని ప్రజలు గంగ స్నాహలు చేశారు. అనంతరం సమీపంలోని ఆలయాలను సందర్శించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరపారు. ఉదయం నుంచి గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులతో సందడి నెలకొంది. వాల్గొండ రామలింగేశ్వరాలయం నిర్వహకులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపారు. అనంతరం స్వామి వారి ముందు చతుర్మసా గండ దీపం వెలిగించి తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కోరుట్ల : తొలి ఏకాదశి వేడుకలు గురువారం పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని దేవాలయాలు భక్తుల సందడితో కిటకిటాలడాయి. పట్టణంలోని వెంకటేశ్వర, నగశ్వర, వేణుగోపాల స్వామి, అష్టలక్ష్మి, మహదేవ స్వామి, కొటి నవదుర్గ దేవాలయాలతో పాటు పలు కాలనీలలో ఉన్న హనుమాన్ ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు విష్ణుశాస్త్ర నామ పారాయణం నిర్వహించారు. దేవాలయాలలోని మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించిన వేదపండితులు ప్రత్యేక పూజలను నిర్వహించి దర్శనం జరిపారు. పట్టణంలోని పలు దేవాలయాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తన కార్యకర్తలతో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహుకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : మండలంలోని అన్ని గ్రామాలలో తొలి ఏకాదశి వేడుకలు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో వివిధ దేవా లయాలలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న భక్తులు వేడుకలను నిర్వహించారు. అయా కార్యక్రమాలలో మాజీ ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.



వేంకటేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



మల్యాలలో తులసి అర్చనలో భక్తులు

మల్యాల: మండలంలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. లంబాడిపల్లిలో గల పద్మావతి సమేత వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారికి కోటి తులసి అర్చన చేశారు. అలాగే పలు గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో అంజన్నకు అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. వెంకటేశ్వర స్వామి, అమ్మవార్లను అలంకరించారు.

వెల్గటూర్: వెల్గటూర్ మండలం లోని అన్ని గ్రామాలలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. కోటిలింగాలలో గోదావరి పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి అర్చనలు అభిషేకాదులు నిర్వహించారు. కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఏకాదశి వ్రతం ఆచరించే వారు గుమ్మాలను పూలతో, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. శ్రీ మహా విష్ణువు, లక్ష్మీ దేవి చిత్ర పటాలకు అందంగా అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బీర్‌పూర్: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని బుధవారం బీర్‌పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో భక్తులు భారీ సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారికి క్షీరాభిషేకం, హారతి మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని జగిత్యాల డీఎస్పీ రఘుచంధర్ కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంతోష్, మదుకుమార్, సంతోష్, సిబ్బంది రాజయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లావైద్యాధికారి సమియొద్దిన్

జగిత్యాలరూరల్, జూలై 17 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సమియొద్దిన్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో బుధవారం సీజనల్ వ్యాధుల పై వైద్యసిబ్బంది చేస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్ల వద్ద నీరు నిల్వకుండా చూసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు గుడ్లుపెట్టి లార్వాగా రూపాంతరం చెంది వాటిని నుంచి దోమల పునరుత్పత్తి పెరుగుతుంద న్నారు. గ్రామాల్లో డ్రైనేజీలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామపంచాయతీలు గ్రామాల్లో క్రమం తప్పకుండా రోజునీరు విడుదల చేస్తే గ్రామాల్లో నీరు నిల్వకుండా ఉంటుందని తద్వారా కొంత మేర డెంగీ కేసులను నివారించవచ్చు నని పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్, హస్నాబాద్ గ్రామాల్లో రెండు డెంగీ కేసులు నమోదుకాగా, జిల్లా వ్యాప్తంగా 22 డెంగీ కేసులు నమోదైనట్లు తెలిపారు. దోమలు నీరు నిల్వ ఉన్న చోటనే గుడ్లుపెడుతాయని ఒక్కొక్క దోమ 300ల గ్రుడ్లను పెడుతుందన్నారు. దోమల ఉత్పత్తిని అరిక ట్టాలంటే నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్, జిల్లా మాతశిశుసంరక్షణ అధికారి జైపాల్‌రెడ్డి, ఏఎంవో సత్యనారాయణ, ఎంపీవో సలీం, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్ ఆర్. బెనర్జీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



అంబారిపేటలో చేస్తున్న డెంగీ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

మహాలక్ష్మి ఆలయంలో అఖండ భజన

చందుర్తి, జూలై 17: చందుర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయంలో అఖండ భజన కార్యక్రమాన్ని బుధ వారం ఉదయం ప్రారంభించారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా 24 గంటల అఖండ భజన బుధవారం ఉదయం ప్రారంభమై నిర్విరామంగా గురువారం ఉదయం వరకు కొనసాగించనున్నట్లు మహాలక్ష్మి అలయ కమిటీ చైర్మన్ బాశెట్టి భాస్కర్ తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలోని భజన మండలి, వేములవాడ మండప హనుమాన్ భజన మండలి, సిరిసిల్ల భజన మండలి సభ్యుల పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో వేముల వాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, నాయకులు చిర్రం తిరుపతి, చింతపంటి రామ స్వామి, పులి సత్తయ్య, గొట్టె ప్ర భాకర్, రాజూరి రవీందర్, బాశెట్టి మొగిలయ్య కట్కం నాగరాజు, సిరికొండ మల్లయ్య పొంచెట్టి రాకేష్ పాల్గొన్నారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కోరుట్ల రూరల్, జూలై 17 : మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన బాల్య మిత్రుడు బండి మధు అనే యువకుడి కుటుండానికి అతని బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందించారు. బండి మధు గత కొన్ని రోజుల క్రితం మృత్యువాత పడగా అతనితో చదువుకున్న బాల్య మిత్రులు రూ. 2,42,500 విలువగల బ్యాంకు డిపాజిట్ మధు కూతురు పేరుపై మార్చి అతని కుటుంబంకు అందించారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులు మధు కుటుంబకు అన్ని విధాలుగా అదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాల మిత్రులు పాల్గొన్నారు.



మధు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్న బాల్య మిత్రులు

తాండ్ర్యాల మాజీ ఉపసర్పంచ్ మృతి

కథలాపూర్, జూలై 17 : మండలంలోని తాండ్ర్యాల ఉపసర్పంచ్ బద్దం మహిపాల్‌రెడ్డి బుధవారం సాయంత్రం అనారోగ్యం బారిన బడి మృతి చెందాడు. ఇంటిలో ఉన్న సమయంలో ఒక్కసారిగా లోబీపీ కావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో చికిత్స నిమిత్తం కోరుట్లకు తరలించే క్రమంలో మృతి చెందాడని గ్రామస్థులు తెలిపారు. ప్రజాప్రతినిధిగా గ్రామంలో పలువురి మన్ననలు అందుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లున్నారు.

నేడు రుణమాఫీ సంబరాలు

కథలాపూర్, జూలై 17 : ప్రభుత్వం ఈ నెల 18న లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్న నేపథ్యంలో రైతువేదికల్లో రైతులు సంబరాలు జరుపుకోవాలని ఏవో యోగిత ఒక ప్రకటనలో తెలిపారు. నేరుగా రుణమాఫీ ఖాతాలకు డబ్బులు జమ చేయున్నారని అన్నారు. దృశ్య శ్రవణం ద్వారా రైతు వేదికల్లో రైతులతో ముఖ్యమంత్రి మాట్లాడ నున్నారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్యాల, జూలై 17: మండలంలోని మల్యాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పరిధిలో గురువారం ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ బాలలింగం తెలిపారు. సబ్‌స్టేషన్‌లో బై ఎక్స్‌టెన్షన్ మరమ్మతు పనులు జరుగనున్నందున సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఎక్కువ సేపు కాకుండా మల్యాల, కొండగట్టు, పోతారం, తాటిపల్లి, తక్కళ్లపల్లి సబ్‌స్టేషన్లకు ఉదయం 8.30నుంచి 9.30 వరకు, సాయంత్రం 5.30నుంచి 6.30వరకు మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలి

వేములవాడ టౌన్, జూలై 17 : ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కార్యాలయాలు వేదికగా నిలవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్‌లో వేము లవాడ రూరల్ కాంగ్రెస్ కార్యాలయాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలతో పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు మేలు జరిగేలా చూడాలన్నారు. ప్రజలకు అందుబా టులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయా ణంతోపాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరక ఉచిత విద్యుత్, రూ.500కు వంటగ్యాస్ సిలిండర్ వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ తుక్కుగూడలో రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే రాష్ట్రంలో ఒక చారిత్రాత్మక, సాహసోపేతమైన నిర్ణయంగా రైతు రుణమాఫీ నిలవబోతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.31వేల కోట్లు రుణమాఫీ చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఒక పండగ వాతావరణం నెలకొంద న్నారు. పదేళ్ల రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే దేశం అబ్బురపడేలా రుణమాఫీ చేసినట్లు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోతోందని, బీజేపీ దాని స్థానాన్ని ఆక్రమిం చాలని చూస్తోందని అన్నారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన తర్వాత బీజేపీ ప్రభుత్వానికి రైతులు, ప్రజల పక్షాన వేస్తున్న ప్రశ్నలకు సమాధానం లేకుండా పోయిందన్నారు. పార్టీ రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, రంగు వెంకటేష్, సోయి నేని కరుణాకర్, రొండి రాజు, కనుకయ్య, చిలుక రమేష్, సాగరం వెంకటస్వామి, రాజేశం, నాయకులు ఉన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్‌కు సన్మానం

బోయినపల్లి, జూలై 17: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన నెరేళ్ల శారదను కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించారు. శారద మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించగా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, జిల్లా యాదవ మహాసభ అధ్యక్షుడు ఏటి యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, నాయకులు ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి హైదరాబాద్‌కు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మొహర్రం వేడుకలు



ధర్మపురిలో పీర్లతో ఊరేగింపు



అల్లీపూర్‌లో పులుల వేశధారణలో యువకులు



మేడిపల్లిలో పీరీలతో ఊరేగింపు

ధర్మపురి, జూలై 17: ధర్మపురి మండల కేంద్రంలో మొహర్రం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు వీధుల్లోని ఆషూర్‌ఖానాల్లో నెలకొల్పిన పీర్లు, నాల్‌సాబులను డప్పు చప్పుళ్లు, సన్నాయి వాయిద్యాల మధ్య సాయంత్రం గోదావరి నది వరకు ఊరేగించారు. అనంతరం నదిలో నిమజ్జనం చేశారు. అంతకు ముందు పలువురు పెద్దపులులు, దెయ్యం తదితర వేషాలతో పీర్ల వెంట ఊరేగింపుగా వెళ్లారు. అనేక మంది పీర్లకు, నాల్‌సాబులకు బత్తీసలు, మరమరాల దండలు, కుడుకలు, బెల్లాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకలను ఆయా ఆషూర్‌ఖానాల ముజావర్లు సర్ఫాజ్, హుస్సేన్, షేక్ యూసుఫ్, షేక్ అస్లాం నేతృత్వంలో రాత్రి వరకు ఘనంగా నిర్వహించారు. సీఐ రాంనర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

మేడిపల్లి: గ్రామీణ ప్రాతాల్లో కుల మతాలకు అతీతంగా జరుపుకునే పీరీల పండగ వేడులను ఘనంగా జరుపుకున్నారు. పీరీలను ప్రతిష్ఠించి పదిరోజుల పాటు భక్తి శ్రద్ధలతో కొలచి పదకొండవ రోజు పీరీలను ఉరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఊరేగింపుకుగా వెళుతున్న పీరీలకు భక్తులు దస్తీలు, కుడుకల పేర్లు, చక్కర పేర్లు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉరేగింపులో పులి వేశాలతో యువకులు సందడి చేశారు.

కథలాపూర్ : మండలంలోని పలు గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీల ఆవరణలో పీరీలను ప్రతిష్ఠించగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం రోజుల నుంచి ఉత్సవాల కొనసాగుతుండగా బుధవారం పురవీధుల వెంట పీరీలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. దర్గాల వద్ద పూజారులు భక్తులకు ప్రసాదాలు అందించారు. భక్తులు నిలువెత్తు బంగారం పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాయికల్: పట్టణంతో పాటు మండలంలోని ఇటిక్యాల, అల్లీపూర్ తదితర గ్రామాల్లో బుధవారం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో పీరీల ఊరేగింపు నిర్వహించగా, భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. యువకులు పులల వేశధారణలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. అల్లీపూర్ గ్రామంలో డీఎస్పీ రవిచందర్, సీఐ కృష్ణారెడ్డి, ఎస్సై అశోక్ పరిశీలించారు.

వెల్గటూర్: మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం కుల మతాలకు అతీతంగా మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన పీరీలను గ్రామాలలో డప్పు చప్పుళ్లతో ఊరేగించారు. మొక్కులు ఉన్న మహిళలు మట్కీలు తీశారు. పీరీలకు పూల మాలలు, కుడకల పేర్లు, కనుములు స మర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా పులి వేష ధారులు వేసిన స్టెప్పులు ఆకట్టుకున్నాయి.

బీర్‌పూర్: మండలంలోని పలు గ్రామాలలో బుధవారం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువకులు, చిన్నారులు, పులి వేశాలు వేసి సందడి చేశారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పీరీల వద్ద గ్రామాల ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్ల మధ్య పీరీలను ఊరెగింపుగా తీసుకవెళ్లే క్రమంలో భక్తులు మొక్కుకున్న విధంగా దస్తీలు కట్టి, కుడుకల పేర్లు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం చెరువులు, కుంటలు, కాలువ వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. మాజీ ఎంపీపీ రమేష్, మజీ వైస్ ఎంపీపీ లక్ష్మన్ రావ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.